విడిప్రతి ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 102590 జులై ౧౩ వ తేదీ ౧౯౩౬ సోమవారము అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ | తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | సంచిక ౯

శా శ ౧౮౫౮ శ్రీ ధాత సం॥ ఆషాఢ బ॥ ౧౧ సోమవారము ౭ మహా జేరు ౧౩౪౫ ॥

పంచదార పరిశ్రమ

పి. వి. రమణారావుగారు

బి యస్సి (ఆనర్సు) టెక్నాలజీ

మన హిందూదేశమునకు యూరోపియసాంప్రదాయములు తగిలినప్పటినుండి మన వర్తకవ్యాపారములను వారుక్రమముగా నాక్రమింపజొచ్చిరి. మన దేశమున పంచదార పరిశ్రమ ... చియున్న తరుణములో నున్న సమయముననే వారికి కూడ బీటుదుంప (రూటు)నుండి పంచదార చేయవలయునను కుతూహలము జనించినది. ఇప్పటికి సుమారు వంద సంవత్సరముల క్రిందట ఈబీటు పరిశ్రమ మొలకలెత్తినది. బీటురూటు చిలగడదుంపవలెనుండి నూటికి ౧౮ మొదలు ౨౦ పాళ్లవరకు సూక్రోజు కలిగియుండును ... దుంపను (రూటును)పై ఆకులతో సహా ... కాని చెరుకు రక్కవలెనే పైభాగము (స్టార్చి) గ్లూకోజు మొదలగు పదార్థములు ఎక్కువగానుండును ... దుంప పైభాగమును కొట్టివేయుదురు ... దుంపలను కాఫీ మరవలెనుండు పెద్ద [Hopper]లో వేసి, చిన్న చిన్న తునుకలుగను ఈముక్కలను వేడి ... నిర్వాహకులయిన మంచు లోపలిభాగము తెరిచిపెట్టి గదులతో నిండియుండి ఈ గదులలో రసము ఖద్రముగా రాచఁబడియుండును. ఈగదుల పొరలలోనుండి వేడినీరు లోనికి ప్రవేశించి రసమును పలుచబడునట్లు చేయును. వెంటనే ఈగదులన్నియు పుటుకొల బొసువలె దబ్బును స్పాంజిని నీళ్లలోవేసి ... నీరు దానిలోని కొళ్లిస్థలములలో ప్రవేశించి సొరజొఱఁకక్కును ఇప్పుడు దీనిని పిండినచో లోనినీరంతయు బయటకువచ్చును అట్లేరసముతోను నీటితోను నిండినబీటుముక్కలను పిండినచో రసమంతయు బయటకువచ్చును.

పైపద్ధతిని డిఫ్యూజన్ [Diffusion] అందురు. దీనికి, ఉపయోగించు ఉపకరణములను "డిఫ్యూజన్ బాటరీ" అందురు. దీనిలో ౧౦ మొదలు ౧౨ పెద్దపీపాలు వరుసగా వలయాకారముగా అమర్పబడియుండును. మొదటిదానిలో నీరునింపి అవిరిసహాయమున వేడెక్కించుదురు. ఈనీరు వరుసగా మొదటిపీపానుండి చివరపీపాకు పోవును. చివరదానిలో బీటుముక్కలు ఉంచఁబడును. ఈముక్కలు క్రమముగా పైనుకనబడే మొదటిదానిలోనికి వచ్చును. నీరు ఆఖరిపీపానుండి బయలుదేఱఁగనే బీటుముక్కలలోనుండెడి రసము చాలవరకు నీటిలో కలిసిపోవును. మొదటిదానిలోనుండి తీయఁబడిన నానిపోయినముక్కలను ఒకటి రెండుమిల్లులగుండా పోనిచ్చి, మిగిలిన రసమును కూడ పిండివేయుదురు. ఇక పిప్పిమిగులును. ఈ పిప్పి దూదివలెనుండుటచే పశువులకు తప్ప మరెందుకుపనికిరాదు.

౨ వ అధ్యాయము

బీటు పరిశ్రమ

దుంపలనుండి రసమును తీసినవెనుక ప్రతియంత్రియు చెరుకు పరిశ్రమాలయమున జరిగినట్లే జరుగును. రసమును రసాయనపదార్థములతో నిర్మలముగావించి పాకముఁబట్టి, స్ఫటికములచేసి పంచదారను విడదీయుదురు. ఈడిఫ్యూజను పద్ధతినే చెరుకుఫ్యాక్టరీలలోకూడ అవలంబించినచో మామూలుకన్న ఎక్కువ రసము ను తీయవచ్చును. కాని మిల్లింగు టాండెముకన్న డిఫ్యూజన్ బాటరీవిలువ చాలఎక్కువ, అంతేకాక పనిచాంప్రవకగుకర్చు, నీటిఅవిరి ఉపయోగముకూడ చాల జాస్తిగనుండుటచే చెరుకుఫ్యాక్టరీలలో ఈడిఫ్యూజను బాటరీ చాల అరుదుగ ఉపయోగింపబడుచున్నది. ఇట్టి ఫ్యాక్టరీ మన హిందూదేశములో ఒక్కటి మాత్రము గంజాము జిల్లాలోని అస్కాలోగలదు. ఇదిచాల పురాతనమైన ఫ్యాక్టరీ ఇప్పటికినిఇది పనిచేయుచున్నది. కాని చాలమార్పులు వచ్చినవి. ఇదివరకు ఈఫ్యాక్టరీ చీనాపంచదారను తయారుచేయుచుండెడిది దీనినే దేశీయ పంచదార యని హిందువులు మడివస్త్రముగా నుపయోగించుచుండెడివారు. అంతేకాక చక్కెరను పాకముఁబట్టి కుండలలో అచ్చుక్రిందపోసి అమ్మువాడుకకూడ కలదు.

చెరుకులోని సూక్రోజుబీటులోకన్న తక్కువగా నున్నప్పటికి, ఎకరము పైరునకు నొలకుబీటుకన్న ఎక్కువటన్నులు దిగుచున్నది. ఇంచుమించు రెండుమూడు రెట్లధికముగా దిగుచున్నది. ప్రపంచము అంతటను తయారగు చక్కెరలో రెండువంతులు చెరుకునుండియు ఒకవంతు బీటు దుంపనుండియు తయారగుచున్నది.

ప్రపంచమున తయారగుచక్కెర

సం॥ ౧౯౩౦-౩౧

చెరుకునుండి	౧౬౦౦౦౦౦౦	మెట్రిక్ టన్నులు
బీటునుండి	౧౧౦౦౦౦	మెట్రిక్ టన్నులు
మొత్తము	౨౭౦౦౦౦౦౦	మెట్రిక్ టన్నులు

సం॥ ౧౯౩౨-౩౩

చెరుకునుండి	౧౭౦౦౦౦౦౦	మె ట
బీటునుండి	౮౦౦౦౦౦౦	మె ట
మొత్తము	౨౫౦౦౦౦౦౦	మె ట

సం॥ ౧౯౩౩-౩౪

చెరుకునుండి	౧౭౦౦౦౦౦౦	మె ట
బీటునుండి	౮౦౦౦౦౦౦	మె ట
మొత్తము	౨౫౦౦౦౦౦౦	మె ట

...నుసెల ప్రారంభమున శ్రీవత్స గారు పంచదార పరిశ్రమనుగూర్చి ప్రచురించిన పునర్విమర్శనము ... దేశీయ ఫ్యాక్టరీపరిశ్రమ వృద్ధిలోనికివచ్చినదని ... దేశములో విదేశపంచదార దిగుమతి క్రమేణా తగ్గుచున్నట్లు విశదీకరించిరి.

సంవత్సరము ౧౯౩౪-౩౫

విదేశ పంచదార దిగుమతి మొత్తము టన్నులు	దిగుమతి విలువ రూ
౨,౬౪,౭౯	౨౩౪ లక్షలు
చీని పంచదార దిగుమతి టన్నులు	దాని విలువ రూ,
౨౬౭౧	౨౪ లక్షలు

సంవత్సరము ౧౯౩౩ ౩౪

విదేశపంచదార దిగుమతి మొత్తము టన్నులు	దిగుమతి విలువ రూ
౨౭౪౬౭౦	౨౯౩ లక్షలు
చీని పంచదార దిగుమతి టన్నులు	దానివిలువ రూ
౨౪౫౫౬	౨౭ లక్షలు

పంచదారను పరిశుభ్రము చేయు పరిశ్రమాలయములు (Suger Refineries)

చెరుకు పానకమును పాకముఁబట్టినచో వల్లగాను ఎఱ్ఱగానుండు ముద్దవలె తయారగును. ఈముద్దలోనే స్ఫటికములు (క్రిస్టల్సు) కూడ ఉండును. దీనినే "మాసకిటు" (Massecuite) అందురు. శీఘ్రముగ చేయుట యనగా రంగుతో కూడుకొనిన పాకము మొలేసునుండి స్ఫటికములను విడదీయుటయు మిగిలిన మలిన పదార్థములనుండి స్ఫటికములను విముక్తము చేయుటయు అవి గ్రహింపవలసిన ప్రాధాన్యము ఇంతవరకు అనేకమైన ఆనాగరికమైన పద్ధతులు అవలంబించుచుండిరి.

ఈముద్దను సన్నని జల్లెడవంటి అడుగు భాగముగల డబ్బాలో పెట్టి ద్రవపదార్థమంతయు క్రిందకు జారవిడుచుచుండిరి. అటుపైన మీఁద నీళ్లుజల్లినచో, నీటిధారలు ముద్దలోనుండి ... చ్చుకొనిపోయి స్ఫటికములను అంటుకొనియుండు పలుచని మొలేసుపొరను దానిలో నుండు మలినపదార్థములతో సహా క్రిందికి లాగివేయుచున్నది. కాని ఈపద్ధతివలన మొలేసునంతయు పూర్తిగ తీసివేయుట వీలుకాదు. అంతేకాక స్ఫటికములుకూడ చాలభాగము మొలేసుతో పోయి చాల నష్టముగలుగుచున్నది. ఈవిధముగా తయారు చేయబడిన పంచదారను "మాస్కోవాడో చక్కెర" (Muscovado Sugar) అందురు. ఇది అన్నింటికన్న నాసిరకమైన చక్కెర. ఇట్టిపద్ధతిని ఇప్పటికిని కొన్ని దేశములలో వాడుచున్నారు.

సెంట్రిఫ్యూగలు మెషీను వాడుకలోనికి వచ్చినపిమ్మట పైవిధానము నశించినది. సెంట్రిఫ్యూగలుతో సులభముగా మొలేసును విడదీయుటయేకాక చక్కెరను నీటితోగాని, నీరు అవిరితోగాని శుభ్రముగా కడిగి, కొంతవరకు చక్కెరను తెల్లబరచుటకుకూడ వీలగుచున్నది. మొలేసుపొర ఎక్కువయుండినచో నీటితో చక్కెరను కడుగు విధానమునకు "ఎఫైనింగు" (Affining) అందురు. అట్లు నుండే చక్కెరను నీటితో కడిగినచో కొంత మలినము పోయి ముందు చేయబోవు శుద్ధివిధానము తేలిక యగును.

ఈ "ఎఫైనింగు" రెండు విధానములుగ జరుపవచ్చును (౧) చక్కెరను జల్లెడవంటి అడుగుభాగముగల పెద్దడబ్బాలలో పోసి మొదట కొంత మలినమైన సిరప్పుతో కడుగవలయును. క్రమముగా ఉపయోగపడు సిరప్పు పరిశుభ్రమైనదిగా నుండవలయును. ఇట్లు చక్కెర చాలవరకు తెల్లబడునవరకు కడుగవలయును. సిరప్పుపైనుండి మొలేసును అరక్షించి, క్రిందికి పీల్చుచున్నది. (౨) లేక సెంట్రిఫ్యూగలు మెషినులో నీటితోగాని, అవిరితోగాని, సిరప్పుతోగాని మరిపట్టినంతవరకు చక్కెర కరగింపబడిన పానకముతోగాని, సారహీన ఆయిలుతోగాని శుభ్రపరచవలెను. సిరప్పుకాని పానకముకాని వాడినచో వాటి పరిశుభ్రతను క్రమముగ హెచ్చవలయును. వాడిన స్ఫటికములు కరగకయుండును.

ఇట్లు పంచదారను కడిగిన తరువాత ... వేడిపీపాలలోనుంచి అవిరితో వేడిచేసి రంగయిన ఈపాకము ధవళవర్ణము ... పరాయదును పిమ్మట ... లోని మురికి ఆచారమును గాను ... లోను, ... లోను ఈ విషయము ... (శ్రీవారికి తెలుపబడగియున్నను శ్రీ జగద్గురువులు అనుగ్రహించినచో హైదరాబాదునగరమున స్థిరముగ నొకచోటయందు ఏర్పడగలదు ఇది శ్రీవారిస్వప్నము నాక తెలుపబడినట్లు కానరాక ...) ... నముగాక!

— —

కథలు

కథలంటే రచయిత ఉద్దేశించుకొని యున్న భావమును సోదాహరణముగ చదివేవాళ్లమనస్సుమీద అచ్చుగుద్దేకవిత్వమున్నమాట సంక్షిప్తంగా చెప్పాలనుకుంటే కిపెరు గిరించినతరువాత కూడా రచయితతో ఏకీభావం కదరకపోతే ఆకథలో సామర్థ్యం లేదనుకోవాలి. ఉపన్యాసకుడు శ్రోతల మనస్సులను, ఊహలను తనవైపునకు త్రిప్పుకొన్నవాడే పేరుగలవాడైనట్లు కథకుడూ చదువరులను కట్టించుకొనగలిగినవాడే సమర్థుడౌతాడు. కథనాగవేఅంతసేపూ తలపును రద్వంతయినా చెదరనీకుండా చేయగలిగినదే నిజమైనకథ అంటాను.

కథకు కావలసినవి ఒకటి ఉద్దేశం రెండు కల్పన మూడుభాష. ఉద్దేశం అంటే చెపుతా కథను వ్రాయడానికిముందు మనం కథనెందుకు వ్రాయాలో, వున్నస్థితిలో సంఘానికేదన్నా మార్పుతీసుకొని రావడానికో లేకపోతే లోకానికి ఏదయినా క్రొత్తమార్గం చూపించేందుకో అదీకాకపోతే నాగరకుల్యులయొక్క మంచిచెడ్డల్నిక్షేదన్నయినా ఒకదాన్ని స్థాపించడానికో ఆలోచించుకోవాలి. కాని, [పత్రికలు కోరాయికనుక ఏదోతోచింది వ్రాసిపారేశామనేవారి కీపట్టున క్షమాపణ చెప్పుకుంటా] ఆభిజ్ఞాప్రాయమైన సంకల్పం సంఘానికి, సాంస్కృతానికి వుపకరించేవిధంగా వుండటం అవసరం.

రెండుకల్పన మనంసంకల్పించిన వుద్దేశాన్ని లోకానికి అందించేందుకు చిత్రమైనకల్పనను సృష్టించి కథకు పుష్టిగలశరీరాన్ని తయారుచేయాలి మనభావానికి వెరుగెక్కించే హృదయంగమములు — కాని మనసుకుకదిలించేవికాని సన్నివేశాలు సరిచూచుకోవాలి శిల్పి తానుకల్పించేచిత్రసౌందర్యానికెందుకురంగులు, లేతరంగులు ఆయాచోట్ల అవసరమైనంతమాత్రంపూసిచిత్రానికిపరిపూర్ణత్వం ఎట్లు కలిగిస్తూన్నాడో అటులే కథకుడుకూడా తనకల్పనలో రంగులను పూచినట్లుపూయాలి ఉద్దేశంమంచిదయినా కల్పనలో కొరతపడితే కథకు ఎక్కువ చలామణీవుండదు.

ఇకమూడవదిభాష కథలోయిది ముఖ్యమైన అంశం చదువరికివినుగు, అయాసం కలిగించేదికాకుండా, పచ్చియాసతప్పు లేకుండా శిష్టవ్యవహారమయిందిగా వుండాలి. ఒడుదుడుకులు, వొడ్డు పల్లాలు అయినభాష గతుకులనేలమీది కదను త్రొక్కడం విధంగావుంటుంది మంచివుద్దేశంయున్నా, ఆకర్షణీయమైన కల్పన వున్నా, భావములకు సరిగా నదీప్రవాహంగా సాగకపోతే ప్రయత్నంఅంతా వ్యర్థమే. మనం వ్రాసేది మనతెలుగువారికి — ని తదితరులకు కాదని గుర్తుంచుకోవాలి. ఎందుకంటే బహుళప్రయోజనం ప్రచారం అర్థంచేకద ఎక్కువ సమాసాలబందోబస్తీ సంకృతంతోను అడుగడుక్కీ అడ్డుపడే ఇంగ్లీషు ముక్కలతోను కదుపుబ్బ పూసిరి సలపకుండా వుండకూడదు మరి.

తెనుగులో అనుశ్రుతంగా వచ్చేకథలకంటే రచనలుతక్కువ మదనకామరాజుకథలు, శుకసప్తతి, విక్రమార్క కథలు ఏకప్రయోజనమునకే బహుముఖాల ప్రవహించేవికొన్ని, అతీతసాహసాదికములు కొన్ని అవటంవల్ల సంఘానికి అంతగా ప్రయోజనకారులుకావు నీతిచంద్రికాదులు భాషవిషయ ఘటించినా, మానవుతనుభూతముకాని పశుపక్షిసమూహము పాత్రలవటంవల్లనూ, కథలోకథ, అకథలోవేరొకవుపకథ గజిబిజిఅయి కంగారు [illegible] నూ లోకానికి రుచించవు తోడివానవ్రదు దుఃఖిస్తూవుంటే కలిగేసానుభూతి చిలుకా ఎలుక ఏడుస్తున్నవంటేకలుగదు కాశీమజిలీలు జనాన్ని ఆకర్షిస్తాయి కాని అవి నిర్వహించే ప్రయోజనం మాత్రం శూన్యం సంఘాన్ని పయికత్తే వున్నతాశయాలు అందులోలేవు వింతలకు, కల్పనలకు అనీఅభూతమైనవాటి త్రం అవిచాలాదొడ్డవి. పాచబిడ్డలకు రాస్నేలకు వివాహాలు ముడుకు మహాజోరుగా రుగుతాయి ఇంతేవిశేషాలు.

అనుశ్రుతంగావచ్చే కథలు కొన్ని చూపులకు చాలా చిన్నవిగావున్న హృదయమ్మీద ఛాగాపనిచేసాయి. మచ్చుకు ఒకకథలో కొంత

భాగంచూపిస్తా "అనగా అనగా ఒకకాకి పిచ్చుకాను ఆరెండింటికీ మాంచిస్నేహం ఒకరోజున కాకి చిన్నగొయ్యితీస్తే చిన్నకాసుదొరికిది అసంగతివిని పిచ్చుక చిన్నగొయ్యి తీస్తే చిన్నతేలుకుట్టింది కాకిపెద్దగొయ్యితీస్తే పెద్దకాసుదొరికింది పిచ్చుక పెద్దగొయ్యితీస్తే పెద్దతేలుకుట్టింది, ఇత్యాదిగావుంటుంది కథ ఏముసలమ్మో,ముసలయ్యో భావి పౌరులుకాదగిన తమసంతానానికి యీకథ వినిపిస్తూవుంటే అలేతహృదయాలమీద "దురాశ దుఃఖంచేటు" అనే నీతి అట్లా చిరస్థాయిగా చెక్కించబడివుంటుంది "కాపువాడు బంగారుగొడ్డలి" "గొల్లపిల్లవాడు కృష్ణయ్య", "రాజుగారు పాలచెంబులు" "బొల్లిగడ్డనెక్కిన నల్లనయ్య" ఇటువంటివి పరశ్శతాలున్నవి ఈకథాశ్రవణంవల్లను కచిన్నివూహల్లో మంచిమంచి భావాలు తోలకరిస్తాయి నేటిఅటువంటివి శిష్టమైనరచనలు! అసలులేవని కాదునాభావం మంచివాటికంటే మిథలం సముద్రంఅంతా పుష్పకశిం' సంఘానికి, జీవితానికి, ఆత్మవికాసానికిపనికివచ్చేసరుకు అంలులేనేలేదు ఈమాటకు విరుగుడులేనేలేదు ఈమాటకు విరుగుడులయిన కొద్దిమాత్రంకథలు వ్రేళ్లమీద లెక్కపెట్టగగినవి లేకపోలేదు ఉన్నవి' అయితేమాత్రం యీమురంధంలో అతావిఏమూల అణగారిపో[illegible] తవరకూ అసభ్యవర్తనల్లోటీ, అసహ్యాకల్పనల్లోటీ ఓకస్రోతంగావున్నకథలే పత్రికలకు జీవగఱ్ఱలైనవి

మనస నిబ్బరంలేని అబ్బాయిల్తో టెనిఙకడలేని అమ్మాయిల్తోటి సారస్వతం అంతా అట్టుడికినట్టుడికి పోతూవుంది ఈపట్టున ఒకసభ్యదయుని వాక్యం స్మరుకు తగులూవుంది "నీవు వ్రాసేకథను నీభార్యముందు, నీతల్లితోబుట్టువులముందు నిశ్శంకగా చదువకలిగేటట్లు వుండాలి" ఈమాటకు నేడెన్నికథలు నిలుస్తాయన్నది ప్రశ్న' వాక్యం శిల్పంలో ప్రజ్ఞకన్పించ

పూర్వపు ప్రబంధాలన్నీ యిటువంటివేగదా అని అపక్షంవారనవచ్చు నేడు ఆరచనలన్నీ ఎట్లా గర్హింపబడుచున్నాయో చూస్తూనేవున్నాం ఆది చూస్తూకూడా మనంఎందుకు కలాన్ని అపవిత్రంచేసుకోవాలో తెలియకుండావున్నది ఇదేగాక యింకొకవాదమేమంటే, "మేంనిత్యం జీవితంలో జరిగేదృశ్యాలే బహిరంగంచేస్తున్నాం కాని అవ్యంకాదని" అయితే అనవచ్చును కాని, లోకానికి మార్గదర్శియైన కవి తనకావ్యాన్ని జగదుపకారి మార్గంలో నడపించాలికాని సత్యం చెప్పుచున్నాంకదా సభ్యాసభ్యములు లేకుండా వ్రాయడంయుక్తమా మనపిల్లలకు సుమతిశతకం పటిస్తున్నాం కాని కవిచౌడప్పశతకం పటించడంలేదు పెద్దబాలశిక్షకే హక్కిచ్చాంకాని చింతామణినాటకం చదివించడంలేదు కారణం? అవి నైతికమార్గానికి భావి జీవితానికి శుద్ధప్రతిపాదకం కాకపోవడంవల్లనే "నిజమైనదానికి దోషంలేదు" ఎన్నన్నప్పటికీ అంటేసరా "ఏరచయితఅయినా గుండెమీదచెయివేసి తన జీవితంలోని కల్మషంఅంతా బహిరంగంగా వెల్లడించగలడా? ఏం? నిజమైనదానినేగా చెప్పమనడం కోటికిఒక్కమానవుడు అట్లా చెప్పలేడు ఆది ఆత్మవంచనకాదూ? "తప్పులెన్నువారు తమతప్పులెరుగరు" గా మరి

ఇకముగిస్తాను టాల్‌స్టాయ్ రవీంద్రుడుమున్నగువారి కథలు చదువుతూవుంటే ఒకవిధమైన ఆనందం ఆత్మవికాసం కలుగుతూ వుంటుంది మనతెలుగలోనూ అటువంటివి "ఎద్దడి నీళ్లు" "హస్తోదకం" మున్నయిన వున్నాయి కాని లేకపోలేదు ఇప్పటివాళ్లలో ఏ కొలదిమందో ముత్యాలు గ్రుమ్మరించేవాళ్లు లేకపోలేదు కాని వారికృషికూడా ఈరాశిలోకే చేరిపోతూ వుండడం వికారం కలిగిస్తూవున్నది ఎక్కడవున్నా రత్నం రత్నమే రాయిరాయే!

బొడ్డు బాపిరాజు

బొడ్డు బాపిరాజు గారు

చెత్తయెక్కువ అన్నితరగతులవారికి తరగతులంటే పాఠశాలలోనివికావు, బాలకులకు గ్రామ్యజనానికి, పెద్దలకు, స్త్రీలకు హృదయాహ్లాదం ఆత్మోన్నతి కూర్చేరచనలు చాలాచాలా తక్కువ

వర్తమానస్థితి చాలాఘోరంగావున్నది నేటి వాఙ్మయం చీడపురుగులతో తూట్లుతూట్లుపడి తలవాల్చి వ్రేలాడే తోటకూర అకుపాబహుళచ్ఛిద్రంగావుంది కుప్పలకుప్పలవలె ప్రోగుపడి పోతూవున్న యీకథారాశిలో రత్నాలేవో రాళ్లేవో ఏర్పరచలేం సరిగదా, కొన్నికొన్ని చూడటానికే భయంకరంగా వుంటాయి పేగేపత్రికలకూ, ఎదిగేకథలకుఅనకట్టులేదు రెండుగట్లుఒరిసి మరీసాగుతున్నాయి కాని వుపకారంఏమిటి? ఎన్నినీళ్లుంటేమాత్రం ఏదు కల్పనలో క్రొత్తలేదు ఎక్కడిదో కూర్చి కాపీతప్ప అసలైన వుద్దేశమూ అంతకంటేలేదు ఇక ఎందుకోసం ఈకథపుట్టిందంటే పత్రికకోసమే అని చెప్పాలి పత్రికలవాళ్లయినప్పటికీ యీవుప్పెనను అరికట్టలేకుండా వున్నారు పాపం' వాళ్లేం చేయగలరు! సర్వప్రపంచం అంతా వాటికే కైవారాలందిస్తూవున్నది మంచిచెడ్డకే మార్పులేనేలేదు. అంగావొకటేగుది ఒక క్వేటాభూకంపంలాంటిది సారస్వతానికి తటస్థమైతేనే కాని ఈచెత్త చెదారంఅంతా తొలగిపోదు శృంగారంపేరు చెప్పి హాస్యంపేరుచెప్పి భాషనంతా ఖూనీచేసే యీవ్రాతలు సమూలంగా నాశనంకావు కష్టమైన నైతిక జీవనానికి వేసపురుగులైన యీరచనల కప్పటికిగాని విరామంవుండదు

పంచదార పరిశ్రమ

మొదటిపేజి తరువాయి

ను తీసివేయుదురు, కాని రసము గుగానుండును ఈరంగును తీసివేవేటందు చార్ కోలుతోనిండిన పెద్ద నుండి ఈరసమును వడపోసినచో రంగు పదార్థములను, ఇతరతుక్కులను పాడిఆకర్షించి నిర్మలమైనరసమును విడుచున్నది. ఎక్కువగాకలుషబడినసున్న ముకూడ బొగ్గున కంటుకొనియుండిపోవును బొగ్గుయొక్క ఈగుణము ఏమాత్రము రసాయన సంబంధమైనదికాదు బొగ్గుపొడ రసములోనికిపోయి పంచదారలో చిక్కుకొనుటలేదు అందుచే ఈ పంచదారను హిందువులుకూడ వాడుట కేయభ్యంతరము నులేదు. ఈబొగ్గుపొడికిబదులు రసాయన పదార్థములనుకూడ వాడవచ్చును. అట్లువాడినచో, మనకేయాటంకమును ఉండదు.

ఈపరిశుద్ధమైన పాకును (నిరపును) పెనములలో మాసకిట్టుగా మరుగబెట్టుదురు ఈ పెనములో కొంచ "అల్ట్రామెరిను బ్లూ" రంగును కలుపుచున్నారు. దీనివలన స్ఫటికములకు ఒకవిధమైన రంగువచ్చి చాల ఇంపుగానుండును "మాసకిట్టు" చల్లారిన పిమ్మట సెంట్రిఫ్యూగలులో మొలేససును విడదీసి, స్టీముతో బాగుగాకడిగి ఆరబెట్టెదరు. తరువాత వేడిగాలిలో ఈచక్కెరను బాగుగా ఆరనిచ్చినగాని బస్తాలలోకి ఎక్కించగూడదు

పంచదారను రిఫైనుచేసినకొద్ది, మొలేసను ఎక్కువ పోవుచున్నది. వీటిని సద్వ్యయముగా నుపయోగించు మార్గములు కన్పింపకుండుటచే చాల తబ్బిబ్బుపడవలసి వచ్చుచున్నది. దీని నుపయోగించుటకు సారా పరిశ్రమాలయములు చాలకున్నవి. మన హిందూదేశమున త్రాగుడుతో లగింపవలసిన సమయములలో సారాపరిశ్రమాలయములు హెచ్చించుట భావ్యముగాదు. పెట్రోలుబదులు ఈ మొలేససునుంచి శక్తిగల ఆల్కహాలుతీయుట ఉచితమైనదిగా ప్రస్తుతము కన్పించుచున్నది.

ప్రసిద్ధి

ఒకహిందువునకు శ్రీజగద్గురువులవారి శ్రీముఖము

శ్రీహిందువా

ఈజూలై ౨౧ గురువారమురోజున "శ్రీజగద్గురువుగారి యాగమనము" యను శీర్షికక్రింద ప్రశ్నలను యడిగిన ప్రశ్నలకు ప్రత్యుత్తరమొసంగుచున్నారము సావధానచిత్తుడవై వినుము

మావలన యేమి యుపకారమని యడిగితివి మావలన రెండు యుపకారములుగలవు అందు మొదటి యుపకారము-మీతాత, ముత్తాత, తాత, ముత్తాతలచే వెల్లడిగాని, మంచివి గాని ఏధర్మములు, ఏయాచారములు గుడ్డినమ్మకముతో యాచరింపబడినవో అధర్మములనే బోధించుట, అధర్మములనే యాచరణపూర్వకముగా ప్రచారము చేయుట, రెండవయుపకారము-దేశములోనుండు సర్వజనులకు ఇంతకంటె యెక్కువ మంచిని దేవుడు కలుగజేయుగాక యని ప్రార్థనజేయుట ఈయుపకారములు తప్పవేరే ప్రయోజనములు కనుపించవు నీవొసంగిన ప్రశ్నలకు మాతరఫుగా ఇంతకంటె భవదపేక్షితములగు ప్రత్యుత్తరములురావు అటువంటి ప్రత్యుత్తర మొసంగుజనులు వేరేయున్నారు వారివలన సఫలమనోరథుడవు గమ్ము ఇదిమొదలు ఈప్రశ్నలకు మావలన ప్రత్యుత్తరములేమికిని బూనవలదు నీకుగూడా సర్వశక్తుడగు పరమేశ్వరుడు మేముయాచరించు ధర్మములయందే యభిమానము గలుగజేయుగాకయని ప్రార్థించుచున్నారమని శ్రీశ్రీవారు సెలవిచ్చినారు

ఇట్లు మీ శ్రేయోభిలాషి,
వి. వెంకటేశ్వరశాస్త్రి

హైకోర్టు కాగితముగక్షి

కొంతకాలముక్రిందట మన (అదాలతుల్ అలియా) ఉన్నత న్యాయస్థానమునుండి ఒకగెష్టీబయలుదేరెను రాష్ట్రమంతటను కచ్చేరీలలో దరఖాస్తులిచ్చువారు ౩౦ పౌండ్లనూ బ్యాంకీకాగితము-ఆకాగితములోపల వాటర్ మార్కు ఉండవలెను- అట్టికాగితముపైననే ఒకప్రక్కనే దరఖాస్తులు వ్రాసికొని దాఖల్ చేసికొనవలసినదని-ఆగెష్టీ సారాంశము తత్ఫలితముగా ప్రజలకి బ్బందులు కలుగుచున్నవి ఆవాటర్ మార్కు రూబ్యాంకీకాగితాలు బజారులలోదొరకవు అందుచేత కొన్నికచ్చేరీలలో అవి అమ్ముడుచున్నవి ఒక అరరావు (ఫుల్స్కేపుసైజు) ఖరీదు అర్ధణా,అనగా ఒకరీము డబల్ ఫుల్స్కేపుసైజు మాత్రమువకే ౩౦ రూపాయలు, రూబ్యాంకీసైజులో అయినట్లైన రూ ౭౦ లు ఒకరీముఖరీదగును ఇట్టిధరను ఈబీదదేశము భరింపజాలదు అదేమందముగల కాగితము బజారులో రీముగకి ౧౦ రూపాయిలకు దొరకుచున్నది పైగా యీ వాటర్ మార్కు కాగితము విదేశీకాగితము అనిపించుచున్నది మన ప్రియమైన ప్రభువుగారు ముల్కీపరిశ్రమను ప్రోత్సహింపుడోఅని పూరిచెప్పుచుండగా మనదేశములో కాగజీపూరు కోరుట్లవంటి ప్రాచీనకాగిత పరిశ్రమస్థానములు దిక్కులేనివై "పోపోనీళ్లకుబ్బల్లె" అన్నట్లు వైనందిన దైన్యతనొంది శుష్కించిపోవుచుండ మరల యిట్లేల శాసింపవలెనో యూహింపజాలను

హైకోర్టువారి యుద్దేశ్యము మంచిదిగానే యుండును, పలుచని, సన్ననికాగితములపై వ్రాయుటచేత చదువుటకు వీలుకలుగదనియు రికార్డుగానుండదగినవి త్వరలో చినిగిపోవుట సంభవించునయనియు యుద్దేశించియుందురు కాని ఇంతఖరీదులేకుండ, విదేశీయముకాకుండ సర్వశ్రీలక్షణమగునట్లుగా ఏర్పాట్లుచేయుట భావ్యమని సూచించుచున్నాను

—ఒకనిజాంరాష్ట్ర పౌరుడు

భోజనమున దృష్టిదోషము

జగద్గురు శివగంగ పీఠాధిపతులు ఈసమస్య పరిష్కరింపవలెను

(ఒక బ్రాహ్మణుడు)

ఆంధ్రదేశీయులగు హిందువులలోని కొన్ని వర్ణములవారు ఇతరవర్ణములవారు ఎదుటనుండగా భుజించుట అనాచారముగా భావింతురు అనగా బ్రాహ్మణుడు భుజించునపుడు బ్రాహ్మణేతరులు—ని, వైశ్యులుభుజించువేళ, (బ్రాహ్మణుడుకానట్టి) వైశ్యేతరుడుగాని ఎదుటనుండగూడదు బ్రాహ్మణుడు భోజనము చేయుచుండగా ఎదుటకు శూద్రాది వర్ణమువారు వచ్చినచో అనేకసారులు మొదటివారు భోజనము వదలిపెట్టుటయు, అంతకంటె నుదారభావముకలవారు విస్తరిలో వడ్డింపబడియున్నదిదిని మరల మూసిపెట్టించుకొనకపోవుటయు సాధారణముగా జరుగుచుండును బ్రాహ్మణ వికొందఱు—ముఖ్యముగా విశేషలు (తలవెంట్రుకలు తీయుంచుకొనినవారు)—ఈవిషయమున చాల పట్టుదల కలిగియుండుట నాకనుభవమైనది

అయినను, హైదరాబాదు రాజ్యములోని ఆంధ్రజిల్లాలలో కొన్నిచోట్ల—ముఖ్యముగా మహారాష్ట్రజిల్లాలకు సరిహద్దునున్న నిజామాబాదు, మెదకుజిల్లాలలోని కొన్ని ప్రాంతములలో—పైనచెప్పిన ఆచారము ఆంధ్రులలో చాలతక్కువ, లేనేలేదని చెప్పవచ్చును అనగా వారు శూద్రులు ఎదుటనుండినను భోజనముచేయుట ఆక్షేపముగా దలంపరు నేటికినుమారుముప్పది సంవత్సరములక్రిందటనే ౧౯౦౬ ఫసలీలో, నేను ఆదిలాబాదు జిల్లాలోనిదగు నిర్మలలో శిష్టాచారియగు నొకబ్రాహ్మణగృహస్థునింట నీయాచారమును—కొందరు దీనిని దురాచారమని యనవచ్చును—చూచి ఆశ్చర్యపడితిని దాదాపు ౧౫ సంవత్సరములక్రింద మెదకుజిల్లాలోని అందోలునందు వైదికబ్రాహ్మణుల గృహమున సమారాధనలో బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులు ఒకరియెదుట నొకరుగూర్చుండి భోజనము చేయుచుండగా చూచితిని అచ్చటభుజించిన బ్రాహ్మణులలో నేనొకడను

ఇది గ్రామములలోని సంగతి హైదరాబాదు నగరమునందున్న మహారాష్ట్ర బ్రాహ్మణుల గృహమున జరుగభోజనముల సందర్భమున దృష్టిదోషము ఏమాత్రము లెక్కించుటలేదు దీనిని బట్టి నేను సూచించునదేమనగా, మహారాష్ట్రదేశమున నిట్టిదోషము లేదు, కనుకనే మహారాష్ట్రదేశము వారెచ్చటనున్నను వారుదీనిని పాటించుటలేదు వారియాచారము వారిదేశపు పరిహద్దులలోనున్న ఆంధ్రదేశీయుల యందును స్థిరపడినది!

"ఏదేశమున నివసించువారు ఆదేశాచారమును అనుసరించవలయును"అనునది సాధారణసూత్రము అందరును ఒప్పుకొనదగినది కాని హైదరాబాదులోని బ్రాహ్మణుల కిది విచిత్రముగా నుండకమానదు ఉదాహరణార్థము,రాఘవరావుఅను బ్రాహ్మణుడు వామనరావుకుగారి ఘంటకిందునకు బోయినప్పుడు బ్రాహ్మణేతరుడు ఎదుటనుండినను భుజించవలసియుండును కాని శ్రీదేశాయాముారావు చిదానందమఠమున భుజించు దృష్టిదోషమును పాటించవలయును క హైదరాబాదులో ఒకవ్యక్తి పరస్పరభిన్న నీభోజన ఆచారమునకు లొంగవలసియున్నాడు ఇది చాల ఆశ్చర్యకరమైన విషయము! తెలయన, వేర్వేరు స్థలములందు వేర్వేరు ఆచారములుండుట బాగుగనేయున్నది కాని ఒకచోటనే ఒకదేగృహస్థు మహారాష్ట్ర బ్రాహ్మణునియింట భుజించునపుడు దృష్టిదోష మవసరములేకపోవుటయు, తెనుగువారియింట దినునప్పుడు ఈశృంఖలము వచ్చి కాళ్లకు జుట్టుకొనుటయు ఏమాత్రము బోధపడని క్లిష్టసమస్య యగుచున్నది

అసలు, ఈభోజనమున దృష్టి ... పాటించుటయను విషయము ... లేక కేవలము ఆచారమా? ఇదికేవల ... మింతియ ... మగు నాచారమేయైనచో దీనిని అనుకూలమునకేల విడువగూడదు? నేనిప్పుడు వ్రాయుచున్న విషయమునకు చెప్పుటలేదు భుజించువారిలో భిన్నవర్ణులున్నచో వారందరును ఒకరియెదుట నొకరు పేలకూర్చుండి భుజింపరాదో సనాతనులగువారు స్పష్టపరచుట చాలమంచిది ఇప్పటికాలమున నవీన భావములకు సంఘసంస్కరణలమాటకాదు మనమాలోచించవలసినది వారు విశృంఖలులు నది సర్వజనవిదితమే కాని శిష్టాచారులమనుకొనువారైనను నేనుపైచెప్పిన పరిస్థితులను దృష్టియందుంచి ఆలోచించినచో దృష్టిదోషమును గొప్పచేయవలసిన కారణము కానపడదు "భోజనమున దృష్టిదోషము పాటింపవలసిన పనిలేదు"అని స్పష్టముగా సనాతనులగు పెద్దలు ధైర్యముతో ప్రకటించగలరా? ప్రకటించినచో, అనవసరమైన ... అర రహితమైన ... నియు, అనానుకూలమైనదియు ఆమలులో పరస్పర భిన్నరూపము దాల్చియున్న ఈయాచారము పూర్వాచార పరాయణులలోకూడ రూపుమాసి పోగలదు

నాయభిప్రాయమున నిదియొక చిన్నవిషయము అదృష్టవశమున నిప్పుడు, శ్రీజగద్గురు శ్రీ శంకరాచార్య దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శ్రీ శివగంగస్వామిగారు మన నగరమున వేంచేసియున్నారు మన హిందూసంఘములోని ఆచారవ్యవహారముల పరిశీలించుటకును ధర్మనిర్ణయము చేయుటకును వారికి అధికారము ఉండునని వేరెచెప్పవలసిన పనిలేదు శ్రీవారిచ్చటనుండు నాల్గుమాసములలో నీసమస్యను విడదీయుట ఉచితము

విఖ్యాత సనాతన ధర్మావలంబులగు నానువనాయక జాగీర్దారుగారు శ్రీరాజా శ్యామరావు ... గారు, పాండురంగరావు జోషీగారు, ... పంతులుగార్లు, వేలూరు రంగధామనాయడుగారు మున్నగు దైవభక్తిపరాయణులు ఆస్తికాగ్రేసరులు ఇప్పటి ఆచారము (మహారాష్ట్రులలోను, ఆంధ్రులలోను ఈ విషయమున నెట్లున్నదో), శ్రీవారికి తెలుపదగియున్నారు శ్రీ జగద్గురువులు అనుగ్రహించినచో హైదరాబాదునగరమున స్థిరమగు నొకఓయాచారము ఏర్పడగలదు ఇది శ్రీవారికృష్టి నాకక్షించుగాక!

నిజాంప్రభుత్వశాఖలందలి కవరుల వాడుపద్ధతి

ఒక ...

... కవరుమూ నిమాయుటగు నుపెరకు జిగురు వ్రాసి అంటించుచున్నారు చిరునామా కవరు నక పైభాగమున వ్రాయుచున్నారు కాని ఒకపర్యాయము యుపయోగించిన కవరుపురల నుపయోగించు ... కాని ఒకకవరును అనేకసార్లు ఉపయోగించు విధానమును మన సర్కారువారనుసరించుటలేదా! ఆగ్లే సర్కారు ఆఫీసులన యనుసరించుచున్నారు

కవరును వాడుపద్ధతి — ఒకకాగితపు ముక్కను ... రెండుకొసలందు జిగురు వానికవరుమూతిని మూయుటకు జిగురు వ్రాయకయే మడిచి దానిపైన ఒకకొస నంటించవలెను రెండవకొస కవరుక్రిందుభాగమున యంటించవలయును ఈకాగితపుముక్క కవరుమూతిని కప్పియుండును ఈకాగితపుముక్కమీద చిరునామా వ్రాయవలెను ఆకాగితపుముక్కచించి మూ... తెరచియుండిన కవరులోని కాగితము తీసికొనవచ్చును. చిరునామాసుస్వయముగ నుండును తపాలముద్రలకొరకు గలిగినంతకాలము కవరును యెన్నిపర్యాయములైన వాడుచుండవచ్చును ఇప్పటికైన సర్కారువారీ విధానమును గమనింతురుగాక

రఘునాథప్రసాద్ (N S R) } ... రావు బి ఏ
జా...

మనదేశీయులన—అందుముఖ్యముగా తెలంగాణావాసుల—పీల్చి పిప్పిచేయుచున్న దురభ్యాసములలో త్రాగుడువంటిది మఱియొకటి లేదు దీనిని తొలగింపజేయవలయునని మన ప్రభుత్వమువారున ప్రయత్నించుచున్నారు కొన్నిమాసముల క్రింద వారొక కేంద్రసంఘము నేర్పరచి సంవత్సరమునకు అయిదువేల రూపాయీలు మంజూరుచేసినారు అవసరమున్నచో మొత్తమును హెచ్చించెదమనిరి దీంతో మద్యపాన నిరసనమునకై ప్రచారము చేయించవలయునని వారి సంకల్పము జనుల పక్షమునను, సభానుభములను మనదేశములో ఈదురభ్యాసమునుగూర్చి ఖండన జరుగుచున్నది కాని మొత్తముమీద ఈదురభ్యాసము తగ్గుచున్నట్లు కానరాదు ఈవిషయమును గురించిన కొన్నివివరములు ప్రభుత్వమువారు ఇటీవల ప్రకటించిన నివేదిక [రిపోర్టు] ౧౩౪౩ ఫ లో దొరకుచున్నవి

మన కల్లు సారాలు

ఆంధ్రమహాసభా స్థాయిసంఘ కార్యదర్శులు

ఆదాయము

ప్రభుత్వమువారికి ఆబ్కారీశాఖమీద పైని వచ్చిన మొత్తము ఆదాయము ౧౭౫౪౧౯౭౬ రూపాయలు ఆరేండ్లక్రిందట అనగా ౧౩౩౭ ఫసలీలో ఆదాయము ౧౭౧౪౯౬౭౩ రూపాయలు అనగా వృద్ధి ఈఆయిదేండ్లలో ఒకసంవత్సరమునకు సుమారు ౮ లక్షలరూపాయలు అయినది కనుక మొత్తముమీద ఆదాయము హెచ్చుచునేయున్నది

దేశవాళీ సారా

మనఆదాయములో పెద్దపెద్దమద్దులు దేశవాళీ సారా, కల్లుఅనునవి రెండే ౧౩౪౦ ఫసలీలో సారావల్ల ఆదాయము రు ౬౩౦౩౧౭౭౭ ఆరేండ్లక్రింద దీనిఆదా ౧౩౩౭ లో ౭౬౭౭౭౧౭ ఉండెను అనగా ౩౨౫౦౦౦ రూపాయలపై చిల్లర తగ్గినది సారాయిఆదాయము క్రమక్రమముగాతగ్గుచున్నది ప్రభుత్వమువారు ప్రకటించిన లెక్కల ప్రకారము గత ౫ సంవత్సరములలో ఖర్చైనసారావివరములు ఈక్రిందగలవు

౧౩౩౮ ఫ	౯౧౦౪౨౭	గ్యాలనులు
౧౩౩౯ ఫ	౭౨౪౮౭౯౭	,,
౧౩౪౦ ఫ	౬౩౬౧౯౧	,,
౧౩౪౧ ఫ	౫౫౪౩౭౭	,,
౧౩౪౨ ఫ	౪౯౭౩౨౫	
౧౩౪౩ ఫ	౪౭౭౦౩౪	

ఈవిధముగా ఆరేండ్లకాలములో సారాకు గిరాకి దాదాపుసగము తగ్గినదని చెప్పవచ్చును ఇది దేశీ సారాసంగతియని గ్రహించవలయును

కారణములు

ఆబ్కారీ నాజముగారు ఈతగ్గుదలకు రెండుకారణములు సూచించినారు ౧ ప్రజల ఆర్థికదుస్థితి ౨ కొందరురహస్యముగా భట్టీలుపెట్టి సారాచేయుచున్నందున అచౌకసారాను త్రాగుచుండుట ఇందులో రెండవదానిసంగతి మనకు తెలియదుకాని మొదటిమాత్రము యథార్థమేయనిపించుచున్నది ఏలయనగా, మనదేశములోని ఆర్థికమాంద్యము ౧౩౪౦ ఫసలీనుండి బయల్పడినదనుట అనుభవైకవేద్యము వరుసగా స్పష్టముగతగ్గింపు పైఅంకెలలో అప్పటినుండియే కానవచ్చుచున్నది రాబోవు అనుసంవత్సరములలోకూడ ఈతగ్గుదల నివారణకాదని ఆబ్కారినాజముగారు అభిప్రాయపడుచున్నారు వారిఅభిప్రాయము నిజమేకాగలదుఅని మాకుతోచుచున్నది ప్రభుత్వాదాయములో ఈ తగ్గుదల అట్టిదృక్పథమున విచారకరము కావచ్చునుగాని మద్యపానదురభ్యాసమువలన జనులకు కలుగుచున్న శారీరక మానసిక నైతికనష్టము తగ్గుచుండుట మంచిదేయని చెప్పవలసివచ్చును ఈదృష్టితో ప్రభుత్వమువారును తగ్గుదలకు విచారపడరు ఏలయన వారును ప్రజాక్షేమమునే కోరుచున్నారనుట నిర్వివాదాంశము

మన కల్లు

ప్రభుత్వమువారి ఆబ్కారీ ఆదాయములో ముఖ్యమైన మరియొక మద్దుకల్లు కల్లుపైన ౧౩౪౩ ఫసలీలో ఆదాయము రూ ౧ కోటి ౫౩ వేల ౭౦౧ ఆరేండ్లక్రింద ౧౩౩౭ ఫ లో రు ౭౩ లక్షల ౬ వేల ౩౫౬ అనగా ఈకల్లు ఆదాయము క్రమక్రమముగాహెచ్చి ౧౩౪౩ఫ లో ౧౭ లక్షల పైచిల్లర రూపాయలు పెరిగినవి కల్లుఆదాయము హెచ్చుట యనగా తెలంగాణాప్రజల హీనదశవిషయమున హెచ్చుట యనియేకదా అర్థము ఏలయనగా మహారాష్ట్రజిల్లాలో కల్లువ్యాపారము చాలతక్కువ "సారా ఆదాయములో తగ్గుదలకు ఆదుయవంటివిని కల్లు ఆదాయము హెచ్చి ఆనష్టమును పూర్తిచేయుటయేకాక మొత్తముఆదాయమును హెచ్చించినది" అని ప్రభుత్వమువారి నివేదిక [రిపోర్టు] లో కలదు

ఫలితాంశము

పైసంగతులనుబట్టిచూచిన మన తెలుగుజిల్లాలలో కల్లువిక్రయము ఎక్కువలాభమునిచ్చుచున్నది ఇంతటి ఆర్థికమాంద్యమువచ్చి ౫–౬ సంవత్సరములనుండి జనులను తటపటలాడించుచుండినను కల్లుతాగుట హెచ్చుచున్నది కాని తగ్గుటలేదు సారాత్రాగుట తగ్గుచున్నందునకు మనము సంతోషించవలసినకారణము కనుపడదు ఏలయన దానికిబదులు దీనిలోగిరాకి ఎక్కువగుచున్నది

కర్తవ్యము

కనుక కల్లుత్రాగుటమాన్పుటకై కేంద్రసంఘమును జిల్లాసంఘములను స్థాపించుచున్న మనప్రభుత్వమువారికి మనము కట్టిగతోడ్పడి శక్తికొలది ఈసంస్కారమునకై పనిచేయవలసియున్నది ప్రజాపక్షమున మనకును ఇదివరకే కేంద్రసంఘము [ఆంధ్రమహాసభా స్థాయిసంఘము] ను జిల్లాసంఘములు [కొన్నిజిల్లాలకైనను] కలవుకావున మనమీవిషయమునెక్కువ శ్రద్ధవహించవలయును ప్రభుత్వమువారేర్పరచిన సంఘములతో మనము సహకారమొనర్చినచో నిరభ్యంతరముగ నీపని సాగగలదు సభల సమావేశపరచుటలో అటంకములుకలుగవు చందాలువసూలగుటకిబ్బందియుండదు ప్రభుత్వమువారియొక్కయు మనయొక్కయు సంయుక్త ప్రయత్నమువలన దేశమున నీయభ్యాసము రూపుమాసినచో ధన్యులమగుదుము

మహాకమా నజామతు ఆబ్కారి

ముల్కుసర్కారెఆలీ

ఇష్తెహారు

దీనివల్ల తెల్పచాయటము ఏమన హుదూదుఆబ్కారిబల్దాసికింద్రాబాదు జిలేమెదకు, అత్రాపుబల్దా బూబునగర్లు, తాలూకా పట్టీ బీపేట, రాజరాపేట్ మౌజ, తాలూకా కామారెడ్డీ, యెల్లారెడ్డి జిలా నిజామాబాదు, వ పర్భని, కరీంనగరం, వుస్మానాబాదు, ఆదలాబాదు బీడు, బీదరు మొదలగుజిల్లాలలో మదరాసుసిష్టము జారీఅయ్యివున్నది కావున యేగ్రామము యింతెజాంఅయితే మదరాసుసిష్టంపైనలయినదో ఒకవేళఆగ్రామములలో నెంబర్లువేయకుండా గీయుటము విషయమయ్యి యెవరైన ముగుబరి చేసినట్టుఅయితే ముగుబరుకు జేరెతావార్ నుండి చెట్టువకట్టుంటికి అర్థరూపాయివరకు యెన్నిచెట్లు బిలానంబరు గీయబడినట్లు సుబూతుఅవునో ఆప్రకారము యివ్వబడును ముగుబరిచేశేవాడు దరఖాస్తుముగుబరిలో పూరిపేరు గుంటిపేరు లేక సర్వేనెంబరువ్రాసి టప్పాజర్యావ మొహాతమీంజిలాకు లేకమహాకమానజామతుకు పంపవలెను సదరుదరఖాస్తులో యెన్నిరోజులనుంచి గీస్తువున్నది లేక గీయటము అయ్యివుంటె యెన్నిదినములుఅయినది సలాహాతు చేయవలసినది ముగుబరిచేసేవానిపేరు రహస్యముగా ఉంచబడును యెవ్వరికిని తెలియచేయబడదు.

గులాంపాషా సిద్దికీ
మదద్గారు నాజం ఆబ్కారీ



లక్నో వాస్తవ్యునికి నిజాం ప్రభుత్వము వారి ద్రవ్యసహాయము

ప్రధానమంత్రియగు మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దురుగారి ఆజ్ఞను బలపరచుచు మౌల్వీ సయ్యదు ముర్తజాహుసేన్ [లక్నో] గారికి నెలవారి ౧౩౪౯ ఫసలీ నుండి జీవితాంతము వరకు నెల ౧కి ౫౦ రూపాయిలు కల్దారుల చొప్పున ద్రవ్య సహాయమును ఇచ్చుటకు ప్రభువుగారి ఫర్మానా అయినది

అచ్చంపేట మున్సఫీభవన నిర్మాణము

న్యాయశాఖవారి ఒరావద్దనుసరించి న్యాయశాఖ మరియు రక్షకశాఖల కార్యదర్శిగారి కోరికపై ప్రధానమంత్రియగు రాజాసర్ కిషన్ ప్రసాదు బహద్దురుగారి అమోదప్రకారము మరియు రు ౨౭౨౦-౦-౦ హాలీ ఉ అచ్చంపేట ప్రధాన న్యాయస్థానము [మున్సఫీ] కట్టించుటకై నిజాంప్రభువుగారు ఫర్మానాద్వారా మంజూరు చేసినారు

కల్వకుర్తి మున్సఫీభవన నిర్మాణము

నిర్మాణశాఖవారి బరావర్దనుసరించి న్యాయశాఖ మరియు రక్షకశాఖల కార్యదర్శిగారి [illegible] ప్రధానమంత్రియగు మహారాజా [illegible] ప్రసాదు బహద్దురుగారి అమోదప్ర[illegible] [illegible]౦౦-౦-౦ హాలీలు మంజూరి [illegible]

[illegible] దరు వేరు పర్గాడు బహద్దురు [illegible] [illegible] ఫౌజు గారి [illegible] [illegible] మరింటిలో మరి రెండు సంవత్సరములు [illegible]

నిజాం రైల్వే శాఖలో నూతనోద్యోగ నియామకములు

మహోన్నత వహించిన నిజాంప్రభుత్వము వారి రైల్వే ఉద్యోగస్థులలో కొందరు ప్రత్యేకముగ నియమించ డి ఒకసంఘము చే దిగువప్రకారం, క్రొత్తపదవులు గ్రహించబడిరి

౧ మిస్టర్ . గణేశరావు [డిప్యూటీ కంట్రోలరు] గారిని మదరాసు, ట్రాన్స్పోర్టేషన్ సూపరింటెండెంటు పదవిపై తాత్కాలికముగ నియోగించిరి

౨ మిస్టర్ బి ఎం కి[illegible] [ట్రాఫిక్] సెక్రటరీగా ని మదరాసుగారు ట్రాన్స్పోర్టేషన్ సూపరింటెండెంటు పదవిపై నియోగించిరి

౩ మిస్టర్ యస్ యఫ్ [illegible]జీ [చీఫ్ ఇన్స్పెక్టరు] గారిని మదరాసుగారు ట్రాఫిక్ సూపరింటెండెంటు రోడ్డు ట్రాన్స్పోర్టు శాఖలో తాత్కాలికముగ నియోగించబడిరి

౪ సయ్యదు మెహిదలి మరియు మహమ్మదు ఫసీయుద్దీన్ [ప్రొబేషనరు] మదరాసుగారు ట్రాఫిక్ సూపరింటెండెంటు పదవులలో నియోగించిరి

౫ మహమ్మదు అస్గరు [ప్రొబేషనరు] గారిని మదరాసుగారు అరటసుగా నియోగించిరి

౬ జి వెంకట్రావు [ప్రొబేషనరు] గారిని ట్రాన్స్పోర్టు బ్రాంచిలో మదరాసుగారు ట్రాఫిక్ సూపరింటెండెంటుగా నియోగించిరి

౭ కొండ్యాల శ్రీనివాసారావు [ప్రొబేషనరు] గారిని మదరాసు స్టోర్సుసూపరింటెండెంటుగా నియోగించిరి.

౮ సయ్యదు అబ్దుల్ ఖాదరు, మిస్టర్ జి యం గాన్గిల్ మిస్టర్ రశీదుఅహమదు సకీబీ మరియు సంగ్రకీ సయోమలను లోకో [బన్సు] శాఖలో అప్రెంటిస్ ప్రొబేషనరుగా నియోగించిరి

శ్రీ జగద్గురు శివగంగ పీఠాధిపతులకు ముద్రించిన విజ్ఞప్తి

నిజాంరాష్ట్ర ఆంధ్రులు పంపకోరిన

ఇప్పుడు కు [illegible] ప్రాంతము (కర్నూలు) న[illegible] రములో కొన్ని దినములనుండి [illegible] చేసియున్న "శ్రీ జగద్గురు శంకరాచార్య సచ్చిదానంద అభినవ [illegible] స్వామి [illegible] శ్రీ శృంగేరి [illegible] మహా [illegible] సన్నిధి [illegible] నిజాంరాష్ట్ర ఆంధ్రులు "శివసాష్టాంగ నమస్కార సహస్రములు" సమర్పించుచు ఈ క్రింది విజ్ఞప్తిని [illegible] అంకి[illegible] -

"మహాదేవా తాము జగద్గురువులని [illegible] సర్వవర్ణముల వారికిని గురుప్రతిక [illegible] మా యథార్థ [illegible] మి [illegible] వేదనలవినినారా [illegible] ఘమున వెడలించిలక [illegible] మా [illegible] సాగము [illegible] కలచినారము [illegible] యుండ [illegible] దయచేసి మమ్ము అను గ్రహింపగలరా? మేము [illegible] మా [illegible] జాపులలోనికి రానియరకులకు? మరియు దేవాలయములలోనికి రాచ్చిన [illegible] సువా? [illegible] మీ [illegible] కొరకు మేము గేవాలయములలోనికి [illegible]

బావులలోనికి [illegible] చెల స్నానము [illegible] ఖులు ప్రసాదించగలరా?

'శ్రీజగద్గురువులకు [illegible] తాము పవిత్ర [illegible] సులు తమకు [illegible] యుండి [illegible]

తము [illegible] శ్రీమద్భగవద్గీతలో ఆది శంకరులు వారులను చెప్పలో, నొక నాదు వాదించి నదకు -

"[illegible] యదిదానీం
[illegible]
[illegible]
సర్వేషాము [illegible] విధిస్తే"

"అని [illegible] మాటలో [illegible] గాని నీయుల [illegible] వాక్యములతో [illegible] పలివిచ్చియుండరు [illegible]

"తాము వారి పీఠ [illegible] తాము గ్రహించి మహోవాక్యము [illegible] అభీ [illegible] పెడింపక [illegible]

హైదరాబాదు ఆయుర్వేద వైద్య సంఘము, [illegible] సమావేశము

[illegible] "[illegible]" [illegible] అన్నారి, [illegible] మార్గముల [illegible] తెలుప [illegible] అని సన్నతి [illegible]

[illegible] మోతీమహల్ టా[illegible] తెలుగుము అంగుమ [illegible]

[illegible] సభనిలుపుచే [illegible] నను [illegible] తరు [illegible]

[illegible] (౧౦) డా [illegible] (ఉపాధ్యక్షులు)
[illegible] (సకలజన [illegible] కారి)

[illegible] తేదీ [illegible] గంటలకు సంఘ [illegible] ఆయుర్వేదాశ్రమ [illegible] సభ్యు[illegible] ప్రార్థితులు

[illegible] ఈభాగ్య [illegible] మాకు తిమకిట్టి వి[illegible] క లిగినది"

[illegible] "అదిహిందూ సాంఘిక సేవా [illegible] [illegible] ప్రతిమ [illegible]

[illegible] వాలంటియర్ [illegible] ప్రతిమ [illegible] వేచియుండె [illegible] పుస్తకము ఒకకి [illegible] పొర్తనైరెను [illegible] చేసెను [illegible] ప్రస్తకము క్రింది నుండి [illegible]

హిందీ పరీక్షల రోజులు

అలహాబాదు హిందీ సాహిత్యసమ్మేళనసంఘముయొక్క ప్రథమ మరియు రాష్ట్రభాష పరీక్షలు ౨౮ సెప్టెంబరు ౧౯౪౬ ఈ హైదారాబాదు [దక్కన్] లో జరుగును. దరఖాస్తులు పెట్టుకొనువారు మద్రితము పైన ఫారము అను పూర్తి జేసి ఫీజులో, పాటు ౨౭ జూలై ౧౯౪౬ లోగా హైదరాబాదు హిందీ ప్రచారకసభ [ఆబిదురోడ్డు] కార్యదర్శి గారివద్ద పెట్టుకొనవలెను. పైవారినుండి వలయు వివరములుకూడా ప్రతిరోజు సాయంత్రం ౫౪గం ల నుండి ౭౪ గం లవరకు పొందవచ్చును

ముల్కీ-భాష పరీక్షా ఫలితంలు

హైకోర్టులో ౧౩౫౪ ఫ లో జరిగిన ముల్కీ-భాషపరీక్ష ఈదిగువవిద్యార్థులు ఉత్తీర్ణులైరి

౧ మహమ్మదుబాఖీరుహుసేన్ (అడిటర్ సుంకపు శాఖ) ౨ గులాంజీలానీ (అమీన్ సుంకపుశాఖ) ౩ శేరంజీఫిరోజుషా (అమీన్, సుంకపుశాఖ ౪ మిర్జాకాజంఅలీ (నాయబు నాసం, సుంకపుశాఖ) ౫, మహమ్మదుజాఫరలీఖాన్ (మొహతెమీన్, సుంకపుశాఖ) ౬ మహమ్మదుఅబ్దుల్ గఫూరు (జాల్నా) ౭ అబ్దుల్ రహీదు (తల్వాదా) ౮ మహమ్మదుమహబూబలీ (సెగేదారు దివానీఃద్దా) ౯ మహమ్మదు సమీ (మదద్గారునాజం) ౧౦ సయ్యాదుజమీలుఆహమదు (నాంపల్లి) ౧౧ మహమ్మదుఅహమదుఉస్మాని (లెకరరు), ౧౨ మహమ్మదుఅబుదులుసతార్ (తనఖీషాజు సదరు మహాసబీ) ౧౩ మహమ్మదుకమాలొద్దీను బి.ఎ.ఎల్ ఎల్. బి ౧౪ సయ్యదు ఖలందరుహుసేన్ బి ఏ ఎల్ ఎల్ బి,

క్రొత్త గ్రంథము రిజిష్టర్ చేయబడినది

హైద్రాబాదు ౨ షహరేవరు

ఉస్మానియా సెంట్రల్ టెక్నికల్ ఇనిస్టిట్యూటులో లెక్చరరగు హాఫ్మీ హబీబు అహమదు [ఫారూఖీ] బి ఏ. డిప్, ఎడ్ గారిచే చేయబడిన "లాసిలి-నీషర్" అను పుస్తకము ౨౭వ నెంబరులో రిజిష్టరు చేయబడినది.

ప్రకటన

బరామె యిత్తిల్లా జుంలా జాగీర్దారు వ మక్తేదార్లా జిలే కరీంనగరము

ఇందువల్ల సమస్త జాగీరు వ మక్తేదార్లా జిలే కరీంనగరమున తెలియపరచడముయేమనగా ఆలియా నజామతు అబుకారి ముమాలికు మహరూసా సర్కా-రెఆలి ఆజ్ఞప్రకారము జుంలా జాగీరు వ మక్తేజాతు జలేహాజ కల్లుదుకాణములహ్యరాజు బతర్జీఖు మద్రాసుసెట్టం హాష్యాలో వ్రాయబడన తారీఖులలో ముస్తఖిరు తాలూకాలలో ఆలీజనాబు అవ్వలుతాలూకుదారుసా॥ జిలే కరీంనగరుగాగి యిజులాసుపైన కాగలవు.కనుక మీారు మీాయొక్క హక్కులనుకాపాడుటకునేవివయమై మీారే జలసా హ్యరాజులో షరీఖువుండగలరు. లేక మీాయిలాకానాయబు లేక ముఖ్త్యారును ఖాహిషుమందుల సహితముగా హ్యరాజుజలసాలో షరీకుచేయించవలసినది. ఒకవేళ తారీకుమొకర్రరుపైన మీారు లేక మీాయొక్క యిలాఖకార్ ఫర్దాజులు మవుజూదుయుండనియెడల మీారు జలసా హ్యరాజులో షరీకు వ హాజర్ వుండకూడదని అనుకున్నట్లు మాకు తెలియగలదు. అందుకు మీాయొక్క అదంహాజిరీపై హ్యరాజు తక్మీలుజాబితాప్రకారం చాయబడును. మరియు తమపరి ఏలాటి వుజర్ కాబిల్ వుండబడను. ఫఖ్తు.

చ॥ ౧౩ షహరేవరు లాగా ౧౫ షహరేవరు ౧౩౫౫ నాలు ముస్తఖిలుకరీంనగరము

చ॥ ౧౭ లాగా॥ ౧౯షహరేవరు ముస్తఖిరు జగత్యాల

చ॥ ౨౧ లాగా॥ ౨౩ షహ॥ సిరిసిల్లా

చ॥ ౨౫ లాగా॥ ౨౭ షహ॥ హుజురాబాదు

చ॥ ౨౯ లాగా॥ ౩౧ సుల్తానాబాదు

చ॥ ౨ మెహరు లాగా॥ ౫ మెహరు ౧౩౫౫ సా॥ ముస్తఖిలుమరకాల

చ॥ ౬ మెహరు లాగా॥ ౭ మెహరు ముస్తఖిరు మంథన

షరహాదస్తఖతు

మిస్టర్. యం. యచ్. రాజఘోట్ట
మొహతెమీాంఆబ్కారి
జిలేకరీంనగరం

నిజాంరాష్ట్ర గ్రంథాలయోద్యమము

"హైదరాబాదు బులెటిన్ పత్రిక" అభిప్రాయము

"గ్రంథాలయోద్యమము" అను శీర్షిక క్రింద జూలై ౧-౩- నాటి "హైదరాబాదు బులెటిను" పత్రిక సంపాదకీయ వ్యాసము ఇట్లున్నది

"మన నిజాం ప్రభుత్వమువారు విద్యావ్యాప్తికై చేయుచున్న కృషిని ప్రోత్సహించుటకు చేయు యత్నమునుబట్టి వారు ప్రజల కృతజ్ఞతకు పాత్రులైనను ప్రభుత్వాధికారులు అవిద్యను నిర్మూలించుటలో గ్రంథాలయోద్యమ ప్రాముఖ్యతను తగినంత గ్రహించియుండకపోవుట విచారకరము. సాంఘిక విషయములలో తక్కిన దేశభాగములకు ఆదర్శముగ ఉన్నా ఈ గ్రంథాలయ వ్యాప్తి విషయములో ఇతరులకంటె ముందంజవేసి గ్రామస్థునికి కావలసిన గ్రంథములను అతని ఇంటికి పోయిచ్చి అతని విద్యాభిలాషను సంతృప్తిపరచు సంచార గ్రంథాలయముల పద్ధతిని జయప్రదముగ నేర్పాటుచేసిరి. పోయిన నాలుగైదు ఏండ్లలో మద్రాసు ప్రభుత్వమువారు ఇంతకుపూర్వమే యున్న విద్యాభిలాషను గ్రంథాలయ స్థాపనతో ఉద్దీప్తింపజేయుటకు చాల శ్రమపడి ప్రశంసనీయములగు ప్రయత్నములను చేయుచున్నారు. ఇకమీదట విద్యాబోధసంస్థలయొక్క గ్రంథాలయములను పాలించుటకు సుశిక్షితులు లభించగల్గుటకై ఆ ప్రభుత్వమువారు గ్రంథపాలక శిక్షణ పరీక్షను మొదటిదానిని ఇటీవలనే జరిపించియున్నారు. ఈ ఉద్యమము ఎంత వేగముతో వ్యాపించుచున్నదో ఆ రాష్ట్రమందలి జిల్లాలలో గ్రామవాసులనుగూడ నీయుద్యమమునకు లాభములను వసూలుచేయుటకు ఒక ప్రణాళికను నిర్మించి ప్రకటించిరి ...హించవచ్చును.

...నాధికారులు పుస్తకములు చదువు ...లాషను కలిగించుటయును ...ప్తిపరచుటయును ఇంతవరకును ...యుండలేకపోవుట విచారకరము. ...ప్రభుత్వమువారి గ్రంథాలయమే ...తెమును ప్రజలకు అభిరుచికరముగ తేనిక కారణము కొంతవరకు ఉన్న తప్పు తక్కువభాషలు నిరాదరింపబడుటయు, న్యూనతకు కారణమగు చేర్పడియుండు గ్రంథాలయములు సాధారణముగా దరిద్రములుగ నుండుటయు, పవిత్రగ్రంథములు లేకయుండుటయు, గ్రంథములను చదువవలెనని ప్రజలకు అభిలాష కలిగించువిధమున పరిపాలించబడక పోవుటయు—కారణములు. జిల్లాలలో గ్రంథాలయములులేని సంస్థలును, మంచిగా సాగని ఏవి గ్రహించబడిన గ్రంథములులేని గ్రంథాలయములును నుండుటచే అక్కడి పనిస్థితులు ప్రభుత్వమువారు ఈవిషయమున మరికొంచెము ఎక్కువశ్రద్ధ వహించి గ్రంథాలయములేని ప్రాథమిక పాఠశాల ఒకటైనను ఉండరాదనియు అట్టి గ్రంథాలయము గూర్చి బాపుకు తగినంత గొప్పదిగనైన నుండవలెననియు, గ్రంథములను ఏరుకొని గ్రహించుటలో విద్యార్థుల భాషను అవసరములను మనసునసుంచుకొనవలెననియు ఆజ్ఞలను చేయుటవిధి.

ఇదిచేయనంతవరకు ప్రజలందరికిని ఉపయోగించుకొనదగు గ్రంథాలయముల నారంభించు పనికిపూనరాదు. ప్రభుత్వవిద్యాసంస్థలకుగాని లేక తదితర విద్యాసంస్థలకుగాని చేర్చబడియుండు గ్రంథాలయములు సామాన్యజనులకు అందుబాటులో నుండవు. ఈస్థితి గ్రామములలో మరియెక్కువ. ఎందుకనగా అక్కడిజనులు గ్రంథాలయములుగల పట్టణములకు దూరమున అక్కడకొందరు ఇక్కడకొందరు నివసించుచుందురు. రైతులకు అంటువ్యాధులను బోధించుటకు సంచార వైద్యశాలలును సినిమాకారులును ఉన్నప్పుడు, గ్రామస్థుని అవసరములను అతని ఇంటివద్ద నేతీర్చుటలో గల ప్రాముఖ్యమును సహకారశాఖ, వ్యవసాయశాఖ తదితరశాఖలును కొంచెము హెచ్చుతక్కువగా గ్రహించుచున్నప్పుడు, మనవిద్యాశాఖవారును వస్తీలచేయరాదో మాకు తెలియకున్నది.

ప్రభుత్వమువారు ఏదోయొక విధానము నేర్పరచుకొనుటకు నిశ్చయించుకొన్నచో, అది కారణములు వారలకు సంపూర్ణముగ తోడ్పడగలరని మాకు నమ్మకముగలదు. వారల సహకారమునకై అడుగకపోయినచో, అదితప్పగాదు. ఏలననగా వారలు తమకు గ్రంథాలయోద్యమమందుగల అభిరుచిని తమకుసాధ్యమైన సందర్భములలో వెల్లడించిరి. వారు (పజాప్రతి) విద్యామహాసభయొక్క రెండవసమావేశములో అట్టితీర్మానమొకటి చేయబడినది. ఆంధ్రమహాసభవారుగూడ ఆవకాశము గల్గినప్పుడెల్ల ఆసభవారు ఆదేశప్రాయముగ తీర్మానించియున్నారు. నిజముగా ఈవిషయములో ఆంధ్రులు అందరికంటె ముందంజవేసిరని చెప్పవచ్చును. పోయినవారము చేసిన ఒకవిజ్ఞప్తిలో ఆంధ్రమహాసభా స్థాయిసంఘ కార్యదర్శులు కొన్నియేండ్లక్రింద తెలంగాణాలో ఇతరులకంటె ఎక్కువ గ్రంథాలయములు స్థాపింపబడినట్లు ప్రకటించుచు, ఇప్పుడు ఏప్రగ్రంథాలయములలో ఎన్నిగ్రంథములు గలవో మున్నగు విషయములను తెల్పవలసినదిగ కోరినారు. కాని అట్టి వాయకత్వములేని విషయములలో ప్రభుత్వమువారు అవశ్యముగా పనిచేయునని మాకు తెలియును. కాబట్టి మహారాష్ట్ర ఆంధ్రకర్ణాటక సంఘములతో కలిసి విద్యానిర్మూలనకై తమశక్తికొలది తోడ్పడవలసినదిగ కోరుచున్నాము.

సహకారపద్ధతిపై వ్యవసాయము

నెలమెంలో మద్రాసు ప్రభుత్వమువారి విజయము

ఉదకమండలం, జూలై

సహకారపద్ధతిపై వ్యవసాయము జరిపిన ఎట్టిఫలితములు గలుగునో పరీక్షించుటకై వెలదె గ్రామములో మద్రాసు ప్రభుత్వమువారు చేసిన ప్రయత్నమువలన మంచిఫలితములు గలిగినట్లు నివేదికవలన తెలియుచున్నది.

ఒక సహకారసంఘమును ప్రభుత్వమువారేర్పరచిరి. దానిలో సభ్యులైన భూస్వాములు ఎక్కువ సేద్యమునకై పోయినవిటికి పెట్టుబడిగా ధనమును సేద్యము చేయుటకై కూలీలను ఒసగిరి. ఇప్పుకొంచెము కొరవడగా, సహకారసంఘమే దానినిపూరించి సేద్యము నెరపెను. రయితులు, సహకారసంఘముతోనే వ్యవహారము జరిపిరి.

పంట పండినతరువాత పంటకు మంచిధర వచ్చువరకు నిలువచేసియుంచి ధర వచ్చిన తరువాత పంటనమ్మిరి. మొత్తము వచ్చిన ఆదాయమును సభ్యులగు భూస్వాములకు వారికిగల భూవిస్తీర్ణమునుబట్టియు వారిచ్చిన పెట్టుబడిధనమునుబట్టియు, సప్లయిచేసిన కూలీల సంఖ్యనుబట్టియు పంచిపెట్టిరి.

సహకారపద్ధతిపైనపంట నిలువచేసియుంచుటకు మంచివీలుండెను. మంచిధర గిట్టెను. సహకారపద్ధతిపై చిన్నభూస్వాములు కలిసి సమష్టి వ్యవసాయము చేయుట చాల లాభకరమని నిరూపణమయ్యెను.

ఉద్యోగ విషయాలు

వ్యవసాయశాఖ మరియు రత్నశాఖలు, కార్యదర్శిగా వానిన ప్రకారము ప్రధానమంత్రిగారు మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దరుగారి ఆజ్ఞచే జిల్లారత్నశాఖ ప్రధాన కార్యాలయములో యిదివరకువున్నటువంటి శ్రీయుత గజానందర్వర్షియుంబకరావుగారికి ప్రస్తుతము యివ్వబడుచున్న ఉపకారవేతనము రూ ౫౦-౬-౦ లు మాత్రమేగాక మరి రూ ౧-౨-౧-౨-౦ లు అదనముగానిచ్చుటకు మంజూరియైనది.

భూమ్యాదాయ శాఖమంత్రిగారి ఆజ్ఞప్రకారము వెల్నెరాజు మీర్ కరీముల్లాఖాన్ మునకపురుశాఖ మోహతెమీమ్ (మహసూల్యాన్ తరం గలు) గారికి ౧౨ ఖుర్దాదు సర్ ౧౩౫౦ ఫ నుండి ౨౨ దినములు ప్రత్యేకసెలవున్న, తర్వాత రెండుమాసములు అయినటువంటివలు మీరుకెలవున్న మజూరుచేయబడినది. వారిస్థానములో మాల్వీ ముస్తఫాయార్ ఖాన్ (సునకపురు) మదద్గారు మోహతెమీమ్ గారిని తాత్కాలికముగా నియమించిరి.

హిజ్ ఎక్సలెన్సీ నైజాముగారి స్వంత ఉద్యోగములో ఏ డి కాం గా నియమింపబడిరి. నిజాం ప్రభుత్వమువారును తర్వాత అందులకంగీకరించిరి. ఈవిషయములో బ్రిటిషిండియా ప్రభుత్వమువారినుండి రెసిడెంటుగారి ద్వారా నిజాంప్రభుత్వమువారికి వచ్చిన మురాసిలావలన "బ్రిగేడియా మిర్జా ఖాదరుబేగు సర్దారు బహద్దరుగారిని లార్డు లిన్లిత్గో వైస్రాయిగారు అయిదుసంవత్సరములు లేక తమ ఉద్యోగకాలము ముగియువరకు స్వంతఉద్యోగములో ఏ డి కాం గా ఏర్పాటు చేసికొనదలచినట్లు తెలియుచున్నది. ఉద్యోగకాలము నవంబరు ౧౯౩౯ నుండి ప్రారంభమగును.

నైజాంటసాల్ఖానా సేవింగుబ్యాంకులలో వడ్డీతగ్గింపు

నైజాం టపాల్ఖానా సేవింగుబ్యాంకులలో దాచబడు రూపాయలకు ఇదివరలో ౧౦౦కి సంవత్సరమునకు మూడు రూపాయల ప్రకారం వడ్డియివ్వబడుచుండెను. కాని ఆజూరు ౧౩౫౦ఫ నుండి నూటికి సంవత్సరమునకు రెండు రూపాయల ఎనిమిదణాలచొప్పునసే యివ్వగలరని టపాలశాఖవారు తెలుపుచున్నారు.

ప్రకటన హర్రాజు
మామిలా ఆబ్కారీబల్దావ
సికింద్రాబాదు

ఇందువలన సకలజనులకు తెల్యపర్చడమేమనగా ఆబ్కారి బల్దావ సికింద్రాబాదు యొక్క కల్లుసారాయిదుకాణములు బర్కు మరియు సర్కారీ వగైరా ఆబ్కారీ వెట్లుయొక్క హర్రాజు సర్ ౧౩౫౧ఫ సాల్ గురించి అట్టి వెల్లడి తర్వాతయొక్క ప్రకటన వేరే యిందు వెంటనే వుంచాలించనయినది ప్రక్క తారీఖులలో వుదయం (౧౦) ఘంటలకు ఆబ్కారి బల్దావ ఆఫీసు నారాయణగూడెంలో అనుకూలమైన షర్తులద్వారా నియమింపబడినది కావున ఆబ్కారీ వ్యవహారములు చలయువారలు సదరు ఆఫీసుపయిన హాజరుఅయ్యి మామిలా పొందవలయును

౧ సికింద్రాబాదు ఆబ్కారి హర్రాజు తారీఖులు ౨౬నుంచి ౨౭ మహాశేవరు సర్ ౧౩౫౦ఫసాలు ఆబ్కారి బల్దావ హర్రాజు తారీఖులు ౨౮నుంచి ౨౯మహాశేవరు సర్ ౧౩౫౦ఫ వస్తి

౨ మరియు యివిషయంలో యేమైయున్న హాశాతములు విచారించదలచిన యెడల ఆఫీసు వారల నుంచి తెలుసుకోవచ్చును. ఫక్తు

మరహూదస్తఖత్
ఆలీజనాబు
అహమదలీఖాన్ సాహెబు
మొహతెమీమ్ ఆబ్కారీ.

గోలకొండ పత్రిక

ధాత నామ సం॥ ఆషాఢ బ॥ ౯

సోమవారము

గ్రంథాలయోద్యమము

మొన్నటి హైదరాబాదు బులెటిన్ పత్రికా సంపాదకీయములో వ్రాసిన విషయములలో విశేషభాగము మనప్రజలును ప్రభుత్వమువారును గమనింపదగియున్నది బులెటిన్ పత్రికాసంపాదకులు సెలవిచ్చినట్లు నిజాం ప్రభుత్వమువారు ఆదాయములో పదవవంతు విద్యకై ఏటేట ఖర్చుపెట్టుచున్నారు. కాని గ్రంథాలయములపై మాత్రము వారిదృష్టి చిరకాలముగా ప్రసరింపవలసినంత ప్రసరింపలేదు మన ప్రభుత్వము వారికీవిషయమున ప్రతికూలమున్నదని కాని, ద్రవ్యాభావమున్నదనికాని యెవ్వరును అనజాలరు. ప్రభుత్వమువారు తలచుకొనిన ౫ సంవత్సరములలో రాష్ట్రమంతటను గ్రంథాలయములతో నింపివేయగలరు. ఒక కోటిరూపాయీలు ఈ ౫ వండ్లలో ప్రత్యేకముగా గ్రంథాలయోద్యమమునకై వినియోగించుశక్తి కలదు.

అయితే అట్లెందుకు చేయలేదందురా? వారు మనసుపట్టించుకొనలేదనవలెను. లేకుండిన అదొక దుష్కరకార్యముకాదు, ఇప్పుడిప్పుడు ఈసమస్యావిచారణలోనికిదిగినట్లు ఊహించవచ్చును ఎందుకనగా రెండుమూడు తాలూకాల నుండి మాలిలేఖరులు గత సంవత్సరములో తహశీల్దారులను పై అధికారులు తమతమ తాలూకాలో గ్రంథాలయములుండిన, వాని స్థితిగతులు తెలుపవలసినదని విచారించిరట

మాసమకాలికులగు బుల్లెటిన్ వారు నగరములోని ఆసఫియా గ్రంథాలయ విషయము నిట్లువ్రాసియున్నారు

"The state library itself is by no means popular, partly by reason of the fact that languages other than Urdu are practially neglected'

"ప్రభుత్వమువారి గ్రంథాలయమే అంత ప్రజాభీష్టముకాదు. కారణమేమనగా, ఉరూతప్ప తక్కిన భాషలు ఇల నిరాదరింపబడినవి."

ఇదే అభిప్రాయమును ఆంధ్రమహాసభవారు ప్రకటించుచు తీర్మానము ప్రథమమహాసభలో గావించియుండిరి. సర్కారీగ్రంథాలయములో అనేకవిలువగల ఖల్మీగ్రంథాలు, చారిత్రికగ్రంథాలు ఉర్దూ, ఫార్సీ, అరబీ భాషలలోకలవు కాని యితరభాషలలో, ముఖ్యముగా సంస్కృతములోను, తెనుగులోనుమనరాష్ట్రమందు తాటాకులగ్రంథాలు అముద్రితములైనవి చాలా దొరుకుచున్నవి. మద్రాసు ప్రాచ్య లిఖితగ్రంథ భాండాగారమువలె నిచ్చటను ఈరాష్ట్రభాషలలోని గ్రంథములను సేకరించియుంచుట అవసరము మరియు ఆంధ్రమహారాష్ట్ర కన్నడభాషలలో ముద్రితమైన ప్రాచీనాధునిక గ్రంథాలనుగూడ తెప్పించుట చాల అవసరము ఈమూడుభాషలలోని ముద్రితగ్రంథములను కొనుటకు సుమారు ౨౦౦౦౦ రూపాయీలు పట్టవచ్చును అట్లుచేసిన సుమారు ౧౫౦౦౦ గ్రంథములు హెచ్చుగుటయేకాక అందరును చాల సంతుష్టినొందుదురు.

అయితే ఇప్పుడు బరోడాలోఉన్నట్లుగాని బ్రిటిషిండియాలో తలపెట్టినట్లుగాని గ్రామగ్రంథాలయములను స్థాపించుట ఇప్పటి మనరాష్ట్ర పరిస్థితులలో లాభకరమౌకాదా యని విచారింపవలెను జనులలో విద్యావ్యాప్తి తృప్తికరముగాలేకుండిన, అవిద్యయే విశేషముగ వ్యాపించియుండిన, గ్రంథముల చదువువారెవరు? దేశములో నూటికి ౧౫లేక ౨౦ మంది యైన చదువవచ్చినవారుండిన గ్రంథాలయములుపకారము కాగలవు. కాని మనరాష్ట్రములో ప్రతిశతి ౫ కన్న హెచ్చుగాచదువుకొన్నవారులేరు. అట్టిచో మొదటవిద్యావ్యాప్తియే ప్రధానముగానుండవలసియుండును.

మనరాష్ట్రమునకు విద్యాసంబంధమగు ౫ వండ్ల ప్లానుచాల అవసరమని మాయభిప్రాయము. ప్రతిగ్రామములలో గ్రామపాఠశాలయుండవలెను. మరియు హెచ్చుసంఖ్యలో చదువ నిచ్చగల వయసుమీరిన వారికి రాత్రిపాఠశాలలుండవలెను.

మరియిదివరకు నిర్బంధోచిత ప్రారంభవిద్య బాలబాలికల మాతృభాషలో చెప్పించవలయును

అట్లుచేసిననే గ్రంథాలయవ్యాప్తి చేయుట లాభప్రదమగును. అంతవరకు మాయభిప్రాయమున ప్రతిజిల్లా స్థలమందును తాలూకాస్థలమందును ఆజిల్లా ముఖ్యభాషలలో గ్రంథాలయములు స్థాపించి పత్రికలు తెప్పించి సౌకర్యములుగలిగించవలెను

న్యాయవాద (ఉమూలె అదాలతు) పరీక్షా ఫలితములు

హైకోర్టులో సన్ ౧౩౪౫ ఫ. లో జరిగిన ఉమూలె అదాలతు పరీక్షలో దిగువవిద్యార్థులు ఉత్తీర్ణులైరి ౧ బి సంజీవరావు[మెదకు] ౨ సయ్యదుమునీరొద్దీన్ (యల్లారెడ్డి) ౩ ఖ్వాజాఅబ్దుల్ సత్తారు (బీదు)

ప్రభువుగారి ఫర్మానుప్రకారం సయ్యదు నిజామతుల్లాపాషా [బ్రిగేడియరు] యొక్క ఉద్యోగకాలము ౧౩ఖుర్దాదు సన్ ౧౩౪౫ ఫ నుండి మరి ఒకసంవత్సరము హెచ్చించిరని తెలియుచున్నది.

త్రివిధ శుభకార్యములు

హైదరాబాదు ఆదిహిందూసభ ప్రధానులగు శ్రీ బత్తుల శ్యామసుందరుగారు గత ౯ జూలై ౧౯౩౬ గురువారము సాయంత్రము పన్నె విలాసమును నూతన గృహప్రవేశము గావించిరి తదనంతరము శ్రీ సత్యనారాయణ వ్రతమాచరించి అతిథులకు శ్రీ॥ భోజనాదులచే సంతృప్తిపరచిరి అంతమున శ్రీ రుద్రశంకర మహేశ్వరులవారితో శ్రీరత్నమాంబ గారి సంస్కరణ వివాహము జరుపబడెను,

ఇట్లు
నిత్యవైష్ణవ
రామానుజాచార్యులు

కవివర్య, గురు శ్రీ, రుద్ర శంకర మహేశ్వరులు

వైశ్య కులగురుస్వాములు

సింహపురి పీఠాధిపతులును, వైశ్యకుల సద్గురువులునగు శ్రీశ్రీశ్రీ గురునారాయణ ఏకాంగి స్వాములవారు వైశ్యకులోద్ధరణార్థమై సంచారమొనర్చుచు ఆంధ్రదేశము, మైసూరురాష్ట్రము దక్షిణ జిల్లాలు, బొంబాయి రాష్ట్రము సంచారమొనర్చి ప్రస్తుతము నైజాం రాజ్యములోని సంగారెడ్డి పట్టణమున విజయముచేసి యున్నారు ఆంధ్రదేశమున శ్రీమాతేగంగరాజు జమీందారు మొదలగు శ్రీమంతులును, మైసూరుస్టేటులో శ్రీ॥ పామిడి సుబ్బరామయ్యశెట్టి మొదలగు ధనికశ్రేష్ఠులును, దక్షిణదేశమున దివాన్ బహదూర్ జస్టిస్ కె సుందరంశెట్టి (హైకోర్టు జడ్జి) మున్నగు ఉన్నతోద్యోగులును బొంబాయి రాష్ట్రమున శ్రీ॥ బిందూరావ్ బల్వంతరావు బి ఏ, యల్ యల్ బి మొదలగు విద్యాధికులును, నైజాంరాష్ట్రమున శ్రీ॥ లక్ష్మయ్య పరశురాం జాజిమున్నగు అగర్భ శ్రీమంతులును శ్రీవారికి భిక్షాపాదపూజలనొసర్చి సన్మానించిరి శ్రీవారు బెంగళూరు బసవగుడియందు "గురుకులాశ్రమ" మొందుస్థాపించి వైశ్య విద్యార్థులకన్న వస్త్రములనిచ్చి విద్య గరపించుచున్నారు. వీరి పర్యటనవిశేషములముందు ప్రచురింపగలము కొలదిదినములలో శ్రీవారు సికింద్రాబాదు, హైదరాబాదు నగరముల కరుదెంచుచున్నారు వైశ్యకులోత్తములు శ్రీవారి యౌన్నత్యముల గమనించి భూరి సత్కారములొనర్చి తమకర్తవ్యమును నెరవేర్పుదురుగాక

దివాన్ జీ సింహపురి పీఠము.

సంగనార్ చరిత్రము

(౮-౭-౩౬) తేదిన హైదరాబాదు నగరమున ఆదిహిందూ భవనములో మహాభక్త నందనారుని కథాకాలక్షేపము జరుపబడెను అనేకులు సభ నలంకరించియుండిరి

హిందూ సంఘమువందున్న పంచజాతుల పటాపంచలై పరుగులిడు ఈకాలమున యిట్టి కథ లచ్చటచ్చట జరుపబడినచో హిందూ సంఘమునందు పొడుకొనిన అస్పృశ్యత పారిపోవునని నాశించబడుచున్నది

క్రొత్త తెనుగు దినపత్రిక

హైదరాబాదు ౫ షహరేవరు

నిజాంరాష్ట్రములో త్వరలో ఒక తెనుగు దినపత్రిక వెడలనున్నదని దక్కన్ న్యూసువారివలన తెలియుచున్నది.

జీవరక్షా ప్రచారము

గత ౨౭-౬-౩౬ నుండి హైదరాబాదు జీవరక్షాజ్ఞాన ప్రచారకమండలివారు సికింద్రాబాదు, బొలారం, తిరుమలగిరి లాలాగూడ మొదలగుప్రదేశములలో భజనలు, ఉపదేశములు, మేజిక్ లాంతరు ప్రదర్శనములద్వారా జీవహింసజరుపు నాచారమును అపుచేయుటకై ప్రచారము చేయుచున్నారు ప్రచారకార్యములో సికింద్రాబాదు మానవసేవాసమితి సభ్యులున్నూ, బొల్లారంలో స్థాపింపబడి జీవరక్షాప్రచారకమండలి నవయువకులందరును అత్యంత ఉత్సాహముతో పాల్గొనుచున్నారు ఆషాఢమాసమున జరుపుచున్న దేవిపూజలు సాత్వికముగా జరుపబడుచుండుట ఈప్రచారకార్యఫలితమని చెప్పుటతిశయోక్తి కానేరదు మలగిరి అమ్మవారిపోచాసమయమందు మునుగూడ హింసించకుండుటయే బోయినవేలకొలది ప్రజలకు పండ్లు ఫలములిచ్చి మహావైభవముగా పూజనుజరిపి తిరుమలగిరి జనులు లోకప్రశంసాపాత్రులైరి ఇతరులుగూడ తమతమస్థానిక దేవాలయములలో విగ్రహ సాత్వికపూజలుజరుపు నేర్పాటుచేయించి పైవారి ననుకరించెదరుగాకయనికోరుచున్నాను

క౦॥ స॥ మూర్తి ప్రచారక్


ప్రధాన న్యాయమూర్తిగారి గుల్బర్గా ప్రయాణము

హైదరాబాదు ౪ షహరేవరు

నవాబు మిర్జాయార్జంగు బహద్దరు [మీర్ మజ్లిస్] గారి అల్లుడగు జైనొద్దీన్ కొన్నిదినములక్రిందట జర్మనీతో మరణించిరి వారి శవము ఉషహర్వరు ఆదివారం సన్ ౧౩౪౫ఫ గుల్బర్గాతేబడి, అక్కడనే దఫన్ మొదలగునవి జరుపబడును కావున యిక్కడి నుండి నవాబుమిర్జాయార్జంగు బహద్దరుగారు యింకొక న్యాయమూర్తులతో గుల్బర్గా వెళ్లెదరని తెలియుచున్నది

మోటరు కొనుటకై అప్పు

న్యాయశాఖ, మరియు రక్షకశాఖల కార్యదర్శి — రి సోదరికపై ప్రధానమంత్రియగు మహారాజ సర్ కిషన్ ప్రసాదు బహద్దురుగారి ఆమోదమపై సయ్యదు ఉస్మాన్ జాఫరు (మున్సిఫు) యల్లారెడ్డిగారికి రు ౧౫౦౦-౦-౦ హాలీలు మోటారు కొనుటకుగాను ప్రభుత్వార్థికశాఖమండి అప్పుగా యిచ్చుచు ఆమోటారును షేదరలు యిన్సూరెన్సు కంపెనిలో భీమా చేయుటకు నిబంధన గావించిరి.



సంస్థానప్రజల దురవస్థ

వైశ్లేషిక క్రింద "బొంబాయి క్రానికల్" పత్రిక ఇట్లు సంపాదకీయములో విమర్శ చేసినది —

